నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
ఆదివారం 23 ఏప్రిల్ 2023



రెండు రోజుల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం: రజిత

బాలానగర్ : రెండు రోజుల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని పెద్దయిపల్లి మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం పాలకవర్గం అత్యవసర సమావేశం నిర్వహించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ రజిని జగన్ నాయక్ మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో రవి సీజన్లో రైతులు సాగు చేసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నదన్నారు. మధ్యతలరులకు వరి అమ్మి నష్టపోరాదని ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ప్రభుత్వ మార్కెట్ యార్డులో ధాన్యాన్ని విక్రయించుకోవాలని ఆమె అన్నారు. బాలానగర్ మండల పరిధిలోని చిన్న రేవెల్లి. పెద్ద రేవెల్లి. మోతీగనాపూర్ ఉడిత్యాల, కేతిరెడ్డిపల్లి, బోడ జానంపేటలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు రోజుల్లో ఈదిగానిపల్లి, రాజాపూర్, తిరుమలపూర్. రంగారెడ్డి గూడా. గ్రామాలలో కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భర్త జగన్ నాయక్ ఉపాధ్యక్షులు మల్లెపల్లి నారాయణరెడ్డి. పెద్దాయపల్లి సర్పంచ్ శంకర్ పాలకవర్గం డైరెక్టర్లు పాల్గొన్నారు.

వ్యక్తిని రిమాండుకు తరలింపు

నవ తెలంగాణ-మిడ్జిల్

వైస్ ఎంపీపీ తిరుపతమ్మ భర్త రవి గౌడ్ పై గత వారం రోజుల క్రితం బోయినపల్లి గ్రామానికి చెందిన సురేష్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపరచడంతో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై రామలాల్ నాయక్ తెలిపారు. గత వారం రోజుల క్రితం బోయిన్పల్లి గ్రామంలో ఒక ఇంటిని నిర్మిస్తున్న స్థల వివాదంలో రవి గౌడ్ అనే వ్యక్తిని ఇంటిని నిర్మిస్తున్న సురేష్ అనే వ్యక్తి పారతో తలకు కొట్టి బలమైన గాయం కావడంతో కేసు నమోదు చేశారు. గ్రామానికి వెళ్లి పరిశోధించి గాయము కలిగిన ఆధారాలను సేకరించి సురేష్ వ్యక్తిని జ్యుడీషియల్ రిమాండుకు తరలించినట్లు తెలిపారు.

శాంతి సామరస్యాలకు ప్రతీక రంజాన్

- ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన రాజకీయ నాయకులు
- మనది లౌకిక ప్రజాస్వామ్య దేశం : మంత్రి శ్రీనివాస్ గౌడ్
- ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకుల హాజరు



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రంజాన్ పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఉదయని ఈద్గా దగ్గర ప్రార్థనలు జరుపుకొని ఆ తరువాత జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయాలకతీతంగా నాయకులు ప్రార్థనలు నిర్వహించారు. మహబూబ్‌నగర్ ,నాగర్ కర్నూల్ ,గద్వాల వనపర్తి ,నారాయణపేట, జిల్లాల పరిధిలో ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపీలు ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా ముస్లింలు హిందువులు ఐక్యంగా ఉండాలని ఒకరు ఒకరు ఆలింగనం చేసుకున్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం 'ఖురాన్' అవతరించిన రంజాన్ మాసంను ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఈ పవిత్ర మాసంలో ఉపవాసాలు, దీక్షలు, ఆధ్యాత్మిక్మక చింతన, దానాలు, ధర్మాలు చేపడతారు. నెలవంకతో ప్రారంభమైన రంజాన్ మాసం.. మళ్లీ నెలవంక రాకతో ముగుస్తుంది. 'ఈద్ ఉల్ ఫితర్' పండుగతో రంజాన్ పండుగ ముగుస్తుంది. రంజాన్ సందర్భంగా మసీదులలో తరావీహ్ ప్రార్థనలు జరుగుతాయి. నెల రోజుల పాటు సాగే రంజాన్ పర్వదిన దీక్షలు చివరి రోజున నెలవంక దర్శనంతో పూర్తయిపోతాయి..తర్వాత రోజు ఈద్ ఉల్ ఫీతర్ అనే పండుగ చాలా వైభవంగా జరుపుకుంటారు. పండుగ రోజున సాధారణంగా ఈద్ ముబారక్, ఈద్ సద్ అని కానీ శుభాకాంక్షలు చెప్పుకుంటారు. వివిధ దేశాల్లో వారి వారి స్థానిక భాషల్లోనూ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు చెప్పుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రార్థన అనంతరం మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్రం ప్రశాంతంగా ఉందన్నారు. హిందూ, ముస్లింలందరూ గంగా,జమున, తహజీబ్ లా జీవనం సాగిస్తున్నారు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు పరిపాలనలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉన్నారనీ గుర్తు చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, మహబూబ్ నగర్ జిల్లా ముస్లిం ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. గడచిన 9 సంవత్సరాల తెలంగాణ పరిపాలనలో రాష్ట్రంలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉన్నారని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక ,పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం అయన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డు సమీపంలో ఉన్న ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరికీ, ముఖ్యంగా ముస్లిం మైనార్టీ సోదరులందరికీ రంజాన్ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో గడచిన తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్రంలో ఎలాంటి శాంతి భద్రతల సమస్య లేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజల జీవిస్తున్నారని అన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ తోఫా తోపాటు, ఇఫ్తార్ వంటి వాటిని పేద ముస్లిం మైనార్టీలకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహాత్మా గాంధీ హైదరాబాద్ సందర్శించిన సందర్భంగా గంగా, జమున, తహజీబ్ లా ఈ ప్రాంత ప్రజలు ఉన్నారు. హిందూ, ముస్లింల కలయికను గొప్పగా కీర్తించారని, కానీ అనంతరం జరిగిన పరిణామాలలో వైరుధ్యాలతో, మత ఘర్షణలు, గొడవల కారణంగా ఎప్పుడు కర్ఫ్యూ వస్తుందో,ఎప్పుడు 144 సెక్షన్ ఎప్పుడు విధిస్తారో తెలియని పరిస్థితి వచ్చిందని ,మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కే. చంద్రశేఖర రావు బాధ్యతలు స్వీకరించిన తర్వాత అన్ని పండుగలను కలిసిమెలిసి జరుపుకుంటూ అందరూ ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు మన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత మైనార్టీలకుప్రభుత్వం అండదండలుగా ఉన్నదన్నారు. ,అంతేగాక మైనార్టీ పాఠశాలలు ,కళాశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, గతంలో కర్ఫ్యూ, 144 సెక్షన్లతో ప్రజలు శాంతిభద్రతల సమస్య ఎదుర్కొనే వారని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ,మహబూబ్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ రహమాన్ మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ కె సి నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్ , జిల్లా రైతు బంధు అధ్యక్ష్యులు గోపాల్ యాదవ్,మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, ఈద్గా కమిటీ అధ్యక్ష్యులు తకి ఇతర ప్రజాప్రతినిధులు ,అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని రంజాన్ సందర్భంగా ముస్లిం మైనార్టీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు .



మంత్రికి ఈద్ ముబారక్ చెప్పిన ఖాద్రి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



రంజాన్ పర్వదినం పురస్కరించుకొని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ ని కలిసిన కింగ్ చోటో ఖాన్ కరాటే డు ఇండియా ప్రెసిడెంట్ మాస్టర్ జహంగీర్ భాషా ఖాద్రీ ఈద్ ముబారక్ తెలిపారు. శనివారం రంజాన్ పర్వదినం సందర్భంగా పురస్కరించుకొని మహబూబ్ నగర్ పట్టణంలోని మార్కెట్ యార్డు సమీపంలో ఉన్న ఈద్గా వద్ద నిర్వహించారు. సామూహిక ప్రార్థనలో కింగ్ చోటో ఖాన్ కరాటే టు ఇండియా ప్రెసిడెంట్ మాస్టర్ జహంగీర్ భాషా ఖాద్రీ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

25న జిల్లా సెమినార్‌ను జయప్రదం చేయండి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఏప్రిల్ లో మహనీయుల జయంతుల సందర్భంగా జరుగు ఏప్రిల్ 25న సెమినార్ ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు తెలిపారు శనివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలోసెమినార్ సంబంధించిన కరపత్రలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు భారత రాజ్యాంగం పైను ప్రమాదంలోకి నెట్టబడిందన్నారు. స్వతంత్ర పోరాటంలో లేనివారు మనుధర్మ శాస్త్రంఉండగా భారత రాజ్యాంగం దండగా పనికిరాదని రాజ్యాంగాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన వారేనేడు దేశాన్ని పాలిస్తున్నారన్నారు. ఇది దళిత గిరిజన మహిళ బడుగు బలహీన వర్గాల ఆర్థిక .సామాజిక .అస్తిత్వనికి పెను సవాల్ గా పరిణామిస్తుందని అన్నారు. మట్టుపెట్టి రాజ్యాం గాన్ని రిజర్వేషన్లను ప్రభుత్వ రంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకే ఏప్రిల్ 5న మహబూబ్ నగర్‌లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించే ఈ సెమినార్ కు దళితులు , నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాణిక్యం రాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ , జిల్లా సహాయ కార్యదర్శి బగవంతు,సీఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్, నాయకులు భాస్కర్,సురేష్,కృష్ణ ,మొగిలితదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం : బీఆర్ఎస్

నవతెలంగాణ- మిడ్జిల్



అన్ని వర్గాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాసులు గుప్తా అన్నారు. శనివారం మండలంలోని వల్లభరావు పల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు కూతురు, పత్రిక కొన్ని నెలల క్రితం చెయ్యి ఫ్యాక్చర్ కావడంతో జిల్లా పార్టీ అధ్యక్షులు జడ్చర్ల ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ సి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి సిఎంఆర్ఎఫ్ నిధులు 41,000 మంజూరు చేయించారని, చెక్కును కొత్త శ్రీనివాసులు గుప్తా లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు చంద్రమౌళి గౌడ్ ,మాజీ సర్పంచులు జి నర్సింహారెడ్డి, ఎండి సర్దార్, మండల కోఆర్డినేటర్ రైతు సమన్వయ కమిటీ శ్రీనివాసచారి, డిప్యూటీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వార్డు మెంబర్ కృష్ణ యూత్ పాలెముని కృష్ణయ్య ఎన్నం సత్యనారాయణ యూత్ అధ్యక్షులు వెంకటేష్ ,మురళీధర్ గౌడ్, బండారి భీమయ్య, ఎన్నో రమేష్, కావలి నరసింహ, కావలి పర్వతాలు, చండూరు ,వెంకటేష్, పెంటయ్య, రాజు వెంకటయ్య , చెన్నకేశవులు, మల్లయ్య నాగేశ్వర్, సుదర్శన్ ఏదుల జంగయ్య , తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి రైతు మృతి

నవ తెలంగాణ- మిడ్జిల్

కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి రైతు మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకున్నది. ఎస్సై రామ్ లాల్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని. చిల్వెర్ గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్డిగూడెం, గ్రామానికి చెందిన రైతు పోతిరెడ్డి రవికుమార్ రెడ్డి (46) శుక్రవారం పురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. సంసార విషయంలో గొడవ కారణంగా మనస్తాపం చెంది పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం బాదేపల్లి ప్రభుత్వ ఆసుపత్రి చేర్పించగా వైద్యం పొందుతూ మృతి చెందినావాడని తెలిపారు. ఈ విషయాన్ని మృతుడి భార్య శౌరీలు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్లపై పండించిన పంటలను ఆరబెట్టవద్దు : ఎస్సై

నవ తెలంగాణ -మిడ్జిల్

రైతులు పండించిన పంటలు వరి మొక్కజొన్నలు రోడ్లపై ఆరబెడితే ప్రమాదాలు జరిగి ఎంతో మంది చనిపోతున్నారని రోడ్లపై పంటలను ఆరబెట్ట వద్దని రోడ్డు ప్రమాదాలకు గురై ఎవరికన్నా గాయాలయితే చట్టపరంగా చర్యలు తప్పవని ఎస్సై రామ్ లాల్ నాయక్ తెలిపారు. మిడ్జిల్ మండలంలోని మండలంలోని అన్ని గ్రామాల రైతు సోదరులకు మిడ్జిల్ పోలీసు వారి సూచనలు రైతులు పాటించాలని లేనిపక్షంలో చట్టపరంగా చర్యలు తప్పవని తెలిపారు. గత సంవత్సరం లాగా పంటలు పండే కాలనీబట్టి పదేపదే రైతు సోదరులకు అవగాహన కల్పిస్తున్న మరియు చట్టం వల్ల జరిగే పరిణామాల గురించి తెలియజేస్తున్న రైతు సోదరులు రోడ్లపై వడ్ల గింజలను ఆరబెట్టడం రైతులకు మంచి పద్ధతి కాదని సూచించారు. గతంలో వెల్జాల్ రోడ్లో ఒక వ్యక్తికి మరణానికి కూడా కారణమైందని ప్రజల ప్రాణులతో చెలగాటమాడం రైతులకు సరి అయిన పద్ధతి కాదని సూచించారు. ఎట్టి పరిస్థితులలో ఆక్సిడెంట్ల విషయంలో గింజలను ఆరబెట్టిన రైతు సోదరులు కారకులైతే చట్టరీత్యా చర్యలు తీసుకొనుటకు వెనుక ఆడే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

కారు ఆటో ఢీ : నలుగురికి గాయాలు

నవతెలంగాణ -హన్వాడ

మండల పరిధిలోని పల్లెమునుకాలనీ దగ్గర ఎదురుగా వస్తున్న కారు ఆటో ఢీకొని నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై రంగనాయక తెలిపిన వివరాల ప్రకారం వేపూర్ గ్రామానికి చెందిన రామకృష్ణ యాదయ్య అత్త కుంట తండా కు చెందిన బాలు నాయక్ మాల్యా నాయక్ ఏపూర్ నుంచి మహబూబ్‌నగర్‌కు ఆటోలో వెళ్తున్నారు. మహబూబ్‌నగర్ నుంచి కోస్గి వైపు వెళ్తున్న కారు రెండు ఎదురెదురుగా ఢీకొన్నాయి.దీంతో రామకృష్ణ ,యాదయ్య కు తీవ్ర గాయాలయ్యాయి. బాలు నాయక్ ,మాల్యా నాయక్ గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా రామకృష్ణ పరిస్థితి తీవ్రంగా ఉందని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి నాయక్ తెలిపారు.

బాధితుడిని మంత్రి పరామర్శ



నవతెలంగాణ- హన్వాడ

మండలంలో కారు ఆటో ఢీకొని గాయపడిన ఏపూరి గ్రామానికి చెందిన రామకృష్ణ యాదయ్య బాలు నాయక్ మాల్యా నాయక్ ను రాష్ట్రమంత్రి వి శ్రీనివాస్ గౌడ్ పరామర్శించారు. సంఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అండగా ఉంటానని మంత్రి భరోసానించారు. మంత్రి వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు..

కంచనపల్లి వీఆర్ఏ కృష్ణయ్య మృతి

నవతెలంగాణ-మిడ్జిల్

మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన వీఆర్ఏ కృష్ణయ్య(60) శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గత కొన్ని రోజుల క్రితం పక్షవాతం రావడంతో ఇంటి దగ్గరనే ఉండేవాడని తెలిపారు. వీఆర్ఏ కృష్ణయ్య అంత్యక్రియల కోసం మండల ఆర్ఐ రామాంజనేయులు మృతుని కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో వీఆర్ఏల హక్కుల సంఘం మండల అధ్యక్షులు శ్రీశైలం ప్రధాన కార్యదర్శి కరుణాకర్, మల్లేష్ , గణేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

శీహరి మృతి పట్ల సంతాపం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

సుప్రసిద్ధ సాహితీవేత్త, సంస్కృతాంధ్ర పరిశోధకులు, శ్రీహరి నిఘంటువు రూపకర్త, హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వ అధ్యక్షులు, ద్రావిడ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి, మహామహోపాధ్యాయ ఆచార్య రవ్వా శ్రీహరి మరణం సంస్కృతాంధ్ర భాషలకు తీరనిలోటని పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. శ్రీహరి నిఘంటువు, అన్నమయ్య పదకోశం, నల్లగొండ జిల్లా మాండలిక పదకోశం, వ్యాకరణ పదకోశం, సంకేత పదకోశం అనే నిఘంటువులను రచించడంతో పాటు అనేక విమర్శనా గ్రంథాలు, వ్యాకరణ గ్రంథాలను రచించారన్నారు.

విద్యార్థులు ఇంటిబాట

- 25 నుంచి ప్రభుత్వ వేసవి సెలవులు
- నంచర్ల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో తల్లిదండ్రుల సందడి
- ఒకరికొకరు హాయ్ బాయ్

నవతెలంగాణ-మహమ్మదాబాద్

ప్రభుత్వ పాఠశాలలకు ఈ నెల 25 నుంచి ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. విద్యార్థుకు పరీక్షలు ముగిశాయి. శుక్రవారం మండల పరిధిలోని నంచర్ల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో చదివే విద్యార్థులు ఇంటిబాట పట్టారు. పాఠశాలకు సెలవులు ఇచ్చారు. మళ్లీ జూన్ 12 న పాఠశాలకు వస్తారు. విద్యార్థులు ఒకరికొకరు హాయ్ బాయ్ చేప్పుకుంటు ఇంటి బాట పట్టారు, పాఠశాల వద్దకు పిల్లను తీసుకు వెళ్లేందకు తల్లిదండ్రులు, బంధువులు రావడంతో పాఠశాలముందకు సందడి కనిపించింది. విద్యార్థులు తమ న్యూగులు, పెట్టెలు సర్దుకునికి పాఠశాలనుంచి బయలుదేరుతు సంతోషంగా కనిపించారు. మొత్తంగా 50 రోజులు సెలువులు రావడంతో విద్యార్థులు ఇండ్లకు వెలుతుండంతో విద్యార్థులు టాటా బైబై చెప్పుకుంటు, ద్విచక్రవాహనాలు, ఆటోలు ఇతర వాహనాల్లో ఇండ్లకు బయలుదేరి వెళ్లారు.



రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ : మంత్రి



మహబూబ్ నగర్ : దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం రైతుల వద్దకు వెళ్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని మన్నెంకొండ స్టేజి దగ్గర గల ప్రాథమిక వ్యవసాయ క్షేత్రం దగ్గర ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో విద్యుత్తు, సాగునీరు లేక రైతులు వ్యవసాయం సాగు చేయటమే మర్చిపోయారని, అలాంటిది తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 24 గంటల కరెంటు ఇవ్వటమే కాకుండా, రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణను మించిన రాష్ట్రం దేశంలో మరొకటి లేదని తెలిపారు. దేశంలో రైతు నిజాయితీపరుడని, కష్టించి పనిచేసేవాడన్నారు. గతంలో కరువు కారణంగా గతంలో ఎన్ని బోర్లు వేసినా నీరు వచ్చేది కాదని, కొంతమంది రైతులు బోర్లు వేయడం ద్వారానే అప్పుల పాలయ్యారని, పంటలు సాగు చేసేందుకు వడ్డీకి అప్పులు తీసుకొని పంటలు పండక పొలాలు అమ్ముకున్న దుస్థితి ఉండేదని, పెట్టుబడి పెట్టేందుకు సైతం రైతులకు అవకాశం లేకుండేదని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, ఎంపీపీ సుధా శ్రీ, పిఎసిఎస్ అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి టైటస్ పాల్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ప్రవీణ్, వైస్ ఎంపీపీ అనిత పాండురంగ రెడ్డి, ఓబులయపల్లి సర్పంచ్ చంద్రకళ, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మండల నాయకులు దేవేందర్ రెడ్డి, డీసీబీసీ డైరెక్టర్ నరసింహులు, తహసిల్దార్ పాండు నాయక్, ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా మైనారిటీ సంక్షేమం

మహబూబ్ నగర్ : రాష్ట్రం ఏర్పడిన తర్వాతే దేశంలో ఎక్కడా లేనివిధంగా మైనారిటీ సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని దేశంలో ఇమామ్, మౌజంలకు గౌరవ వేతనాలు అందించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని ఆయన పేర్కొన్నారు. మహబూబ్‌నగర్, తూర్పు కమాన్ వద్ద ఉన్న జామియా మసీద్ లో రంజాన్ సందర్భంగా ఇమామ్, మౌజంలకు దుస్తులు, నిత్యావసర సరుకులు, గిఫ్ట్ ప్యాక్స్ ను మంత్రి అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాతే ఇమామ్ మౌజంలకు ప్రభుత్వం నెలనెలా గౌరవ వేతనాలు అందిస్తోందని తెలిపారు. మైనార్టీలు అధికంగా ఉన్న కశ్మీర్ లో కూడా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి పథకాలు లేవని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. హైదరాబాద్ వెళ్లిన వ్యక్తి ఇంటికి తిరిగి వచ్చేవరకు భరోసా ఉండేది కాదని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాంతిభద్రతల సమస్యే లేకుండా చేశామన్నారు. మైనార్టీ విద్యార్థుల కోసం జిల్లా కేంద్రంలో గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేశామని, ఒక్కో విద్యార్థిపై ఏడాదికి 1.25 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, జామియా మసీద్ అధ్యక్షుడు అహ్మద్ సన, ప్రధాన కార్యదర్శి జకి, మైనార్టీ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా లెనిన్ 153వ జయంతి

మహబూబ్ నగర్ : సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు లెనిన్ 153 జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు..సీపీఐ(ఎం) పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ ప్రపంచంలో మార్క్స్ ,ఎంగేల్స్ కార్మిక వర్గ సిద్ధాంతాన్ని రాసి ప్రపంచం ముందు ఉంచారు.ఆ సిద్ధాంతాన్ని లెనిన్ ఆచరణలో సమాజానికి అన్వయించి నిరూపించారు. రష్యాలో జార్ చక్రవర్తులకు వ్యతిరేకంగా కార్మికులను, కర్షకులను ఏకం చేసి 1917 విప్లవం సాధించారని .సిద్ధాంతానికి ఆచరణ కుజోడించి అన్వయించి న మహా నాయకుడు అన్నారు .సమాజ కాల పరిస్థితులకు సిద్ధాంతాన్ని అన్వయించడంలో ఆయనకు సాటి లేడని కొనియాడారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు మాట్లాడుతూ మార్క్స్ ఎంగేల్స్ కాలంలోనే ప్యారిస్ కమ్యూన్ కార్మికవర్గం అధికారంలోకి వచ్చి 72 రోజులు పాలన సాగించారని గుర్తుచేశారు. లెనిన్ మొదటి ప్రపంచ యుద్ధాని రష్యాలో అంతర్గత యుద్ధంగా మార్చి



విజయవంతంగా కొనసాగించి విప్లవం జయప్రదం చేయడంలో విజయం సాధించారన్నారు.లెనిన్ యొక్క అపారమైన మేధాశక్తితో అనేక పుస్తకాలు, వ్యాసాలు రచనలు చేశాడని తెలిపారు. నేటి తరానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వాటిని అధ్యయనం చేయాల్సిన అవసరం కమ్యూనిస్టుల పైన నేడు ఉందన్నారు .లెనిన్ యొక్క శక్తిసామర్థ్యాలు అపారమైన మేధాశక్తి ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి ఎన్నో అనుభవాలు నేర్పిందని కొనియాడారు. ఇందులో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు వెంకట్ రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి ,బొల్లె చంద్రకాంత్, కడియాల మోహన్ ,ప్రశాంత్ ,మాణిక్యం రాజు, భరత్ ,నందు ,సురేష్ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్



నవతెలంగాణ- జడ్చర్ల టౌన్

జడ్చర్ల పట్టణంలోని పాత బజార్ మరియు ఇండస్ట్రియల్ ఏరియా వద్ద ఉన్నా ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు దైవ ప్రార్థనలు ముగిం చుకున్నా అనంతరం వారికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

మిడ్జిల్ :ముస్లింల పవిత్ర పండుగైనా రంజాన్ పండుగ 30 రోజుల నుండి ఉపవాసాలు ఉండి భక్తిశ్రద్ధలతోటి రంజాన్ పండుగ శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు వాడియాల ఉన్నాను బోయినపల్లి రాణిపేట్ కొత్తపల్లి చిలువేర్ కాంచనపల్లి తదితర గ్రామాలలో ముస్లింలు దర్గాలలో ప్రత్యేక ప్రార్థన చేశారు. ఎంపీపీగా గెలిచి తొలిసారి మజీద్ లోకి రావడంతో శాలువా పూలమాలతోటి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శశిరేఖ బాలు, స్థానిక మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్ మైనార్టీ నాయకులు బాబా, జహంగీర్, మథిన్ ,ఖురానుద్దీన్ ,జహీర్, నిస్సార్ ,రజాక్,సల్మాన్ ,రషీద్, ఉస్మాన్ ,ఖాదర్ ,నసీర్, గౌస్, అలీముద్దీన్, సిరాజ్, నబి తదితరులు పాల్గొన్నారు.



హన్వాడ :మండలంలో రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదులు ఈదుగల దగ్గర ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్,జడ్పీటీసీ విజయనిర్మల రమణారెడ్డి ,సర్పంచ్ రేవతి సత్యం, ముస్లిం నాయకులు అన్వర్, హుస్సేన్ ,ఎండి, కాసిం పలువురు పాల్గొన్నారు.

బాలానగర్:రంజాన్ ప్రార్థన మందిరాల వద్ద పోలీసులు ఎలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు శనివారం. బాలానగర్,ఉడిత్యాల,మోతీగనాపూర్ .హిమాజిపూర్,.చిన్న రేవల్లి .పెద్ద రేవెల్లి .పలు ప్రార్థన మందిరాల వద్ద పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు.కులమత బేధము లేకుండా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలి : సీఐటీయూ

వనపర్తి రూరల్ : ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని రాష్ట్ర సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి జయలక్ష్మి అన్నారు. ఐకేపీ, వీవోఏ ఉద్యోగుల సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె ఈరోజు కు 6వ,రోజు కు చేరింది. ఈ సందర్భంగా ఈ సమ్మె శిబిరానికి సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, ఐకెపి వివోలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రతినెలా వేతనాలు వివోఏలకు వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ ఏడు నెలలుగా వేతనాలు బకాయి ఉన్నాయని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు , జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు దేవేందర్, కార్యదర్శి కవిత ,మండలం కోశాధికారి చందు, నాయకులు భరత్, హైమావతి, బాలీశ్వరమ్మ, శాంతాదేవి, లలిత, రాధ పాల్గొన్నారు

ముస్లిం సోదరులకు మంత్రి సింగిరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్



ముస్లిం సోదరుల రంజాన్ పండుగను పురస్కరించుకొని వనపర్తి జిల్లా కేంద్రంలోని ఈద్గా మైదానంలో శనివారం వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మార్కెట్ చైర్మన్ పలుసర్ రమేష్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లందజేత

నవ తెలంగాణ- కొత్తకోట



కొత్తకోట పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో 5వ తరగతి గురుకుల పాఠశాల ప్రవేశం కొరకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ తరగతుల కు హాజరైన విద్యార్థులకు కొత్తకోట మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి జే.ఎం. మిషేక్ పరీక్ష ప్యాడ్ లను అందజేశారు. విద్యార్థులు ధైర్యంగా పోటీ పరీక్షలకు హాజరై ప్రతి ఒక్కరు గురుకుల పాఠశాలలో సీటు సాధించాలని కోరారు. ప్రభుత్వం పేదల కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉచిత విద్య వసతి సౌకర్యాలు అందిస్తున్న గురుకుల పాఠశాలలను ఉపయోగించుకోవాలన్నారు.ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న జెఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సతీష్ రాజు, అనిల్ పాల్గొన్నారు.

వరల్డ్ హెల్త్ డే పురస్కరించుకొని ర్యాలీ



నవతెలంగాణ- వనపర్తి రూరల్

అంతర్జాతీయ ధరిత్రి దినోత్సవం వరల్డ్ ఎర్త్ డే సందర్భంగా శనివారం మున్సిపల్ సిబ్బంది వికాస తరంగిణి ఆధ్వర్యంలో వెంకటేశ్వర దేవాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమాతను కాపాడుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వాతావరణ కాలుష్యం భూ కాలుష్యం, నీటి కాలుష్యం, వాయు కాలుష్యం పైన ప్రజలు అప్రమత్తంగా ఉందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని అంతం చేయాలని పెడతారని ఎక్కడపడితే అక్కడ పడవేయకూడదని ఇంటికి రెండు మూడు చెట్ల చొప్పున పెంచాలని వారన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రఘునాథచార్యులు వికాస, తరంగిణి ,సభ్యులు శ్రీనివాస్ ,ప్రమీలమ్మ ,ఆర్పి సరస్వతి, మెప్మా అధికారులు బాలరాజు ,యువరాజు, సరస్వతి, ఇంజనీరింగ్ విభాగం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

లైబ్రరీ సెక్రటరీకి ఘన సన్మానం

నవ తెలంగాణ- కొత్తకోట

వనపర్తి జిల్లా బార్ అసోసి యేషన్ లైబ్రరీ సెక్రటరీ మునగారి కృష్ణ ను సాహితీ కళ వేదిక బృందం శాలువా పులమాలలతో ఘనంగా సన్మానించారు. చిన్న వయసులో న్యాయవాదిగా ఎదుగుతూ బార్ అసోసి యేషన్ లో స్థానం పొందడం గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానాలు పొందాలని సాహితీ కళ వేదిక సభ్యులు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సాహితీ కళ వేదిక సభ్యులు రామన్ గౌడ్, పాల్గొన్నారు.

నేడు గురుకుల ప్రవేశ పరీక్షలు

నవతెలంగాణ- కొత్తకోట

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 2023-24 సంవత్సరానికిగాను ఐదవ తరగతి ప్రవేశ పరీక్షను ఈనెల 23న నిర్వహించనున్నట్లు వనపర్తి సాంఘిక సంక్షేమ జిల్లా సమన్వయ అధికారి రవీందర్ తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష సాంఘిక సంక్షేమ శాఖ, గురుకుల, మహాత్మ జ్యోతిరావు పూలే, ట్రైబల్ వెల్ఫేర్ ఈ నాలుగింటికి కలిపి ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వనపర్తి జిల్లాలో 4312 వంది విద్యార్థులు పరీక్ష రాయబోతున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రానికి ఒక గంట ముందు 9-30 గంటలలోపు పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని. పరీక్షకు వచ్చే ముందు హాల్ టికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, నలుపు లేదా నీలం రంగు పెన్ను, ప్యాడు, వేసవికాలం కనుక ఓ వాటర్ బాటిల్ కూడా వెంట తెచ్చుకుంటే మంచిదని తెలిపారు.

జూరాల కాలువలో పడి ఇద్దరు మృతి

నవతెలంగాణ -ఆత్మకూరు

జూరాల ఎడమ కాలువ నందు నందు కాలువలో పడి ఇద్దరు మృతి చెందిన ఘటన ఆత్మకూరు పట్టణ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం . పట్టణంలోని బీజేపీ క్యాంప్ నందు ఉన్న రాజేంద్రప్రసాద్ లోయర్ జెన్కో నందు డి.యి గా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం సెలవు రోజు కావడంతో ఉదయం స్నానం నిమిత్తం రాజేంద్రప్రసాద్ మరియు అతని బంధువు శ్రావణ్ ఇద్దరి కుటుంబ సభ్యులు భార్య స్వాతి పిల్లలు నిఖిల, ఆదిత్య మరియు అతని బంధువు శ్రావణ్ భార్య నిహారిక ,పిల్లలు వివేక్ కుషాల్ అందరూ కలిసి కాల్వ నందు మెట్ల ప్రాంతంలో స్నానం ఆచరించేస్తుండగా ,నీటి లో ఉధృతి పెరగడంతో పిల్లలు కొద్దిగా దూరం వెళ్లినట్లు వారి కొరకు వీరు వెళ్ళినట్లు ఇలా ఒకరికొకరు పట్టుకోవడంతో నీటి ఉద్రితికి కొట్టుకు పోతూ ఉండగా పిల్లల అంకుల్ కాపాడండి అని అరిచారు. విన్న సమీపంలోని రైతు తెలుగు బాలు ,మరియు అదే ప్రాంతంలో రోడ్డుపై వెళు న్న ఆరేపల్లికి చెందిన ఆంజనేయులు చూసి పిల్లలు రక్షించమని ఆర్తనాదాలు చేయడం చూసి కాల్వలోకి దూకి పిల్లలను ఒడ్డికి చేర్చరు. అంతలోనే రాజేంద్రప్రసాద్ అప్పటికే నీటిలో కొట్టుకుపోయినట్లు శ్రావణి కూడా గల్లంతయినట్లు గుర్తించారు.అయినా ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోలేదు.మొదటి రాజేంద్రప్రదేశ్ మృతి దేహం కొద్ది దూరంలో కొద్దిసేపటికి లభ్యమైనది, మరియు గజ ఈత గాలతో ప్రయత్నిస్తుండగా శ్రావణ్ మృత దేహం లభ్యమైందన్నారు. మృతదేహాలను ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పజెప్పినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులు రాజేంద్రప్రసాద్ తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

డ్రైనేజీ పనులు త్వరిగతిన పూర్తి చెయ్యండి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కొత్తకోట

కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తకోట మున్సిపాలిటీ లో సైడ్ డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కొత్తకోట మున్సిపాలిటీ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుందన్నారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీకి 20కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేప డుతున్నామన్నారు. అందులో భాగంగా సైడ్ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేదని ఇప్పుడు దానిని వెడల్పు చేసి అండర్ సైడ్ డ్రైనేజీ నిర్మిస్తున్నామని తెలిపారు. పనులు నాణ్యవంతంగా ఉండాలని కాంట్రాక్టర్లకు సూచించారు. మనం చేసే పనులు భావితరాలకు ఉపయోగపడేట్టు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, రైతు సంఘం అధ్యక్షుడు కొండారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, నాయకులు సుభాష్, అయ్యన్న, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, లాలు, ఖజమైనోద్దీన్, వసీం, వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జయలక్ష్మి

నవ తెలంగాణ - వనపర్తి రూరల్

మేడే వారోత్సవాలను జయప్రదం చేయండని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జయలక్ష్మి అన్నారు. శనివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మేడే వారోత్సవాలను పురస్కరించుకొని వనపర్తి జిల్లా కమిటీ సమావేశం ఎం రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1 నుంచి 7వ తారీకు వరకు మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి ఆమె పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే రోజు బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కొడ్ల రద్దు కోసం దీక్షలు



చేయాలని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను చౌకగా ధనవంతులకు ఆదాని అంబానీలకు కట్టబెడుతున్నారని తెలిపారు. ఈ మధ్యకాలంలో కార్పొరేట్ టాక్స్ 12 లక్షల కోట్లు మాఫీ చేశారని, కానీ పేదలపై పన్నులు పెంచారని జీఎస్టీ పేరుతో అన్ని రకాల పెట్రోల్ డీజిల్ వంటి గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటే విధంగా ధరలు పెంచారన్నారు. ఈ విధానం ఇలాగే ఉంటే సాధారణ స్థాయి ప్రజలు ఏ విధంగా బ్రతుకుతారని క్రింది స్థాయి కార్మికునికి రోజు వేతనం 178 మోడీ నిర్ణయించడం సిగ్గుచేటన్నారు. కనీస వేతనం 26000 ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ,కోశాధికారి శారద ,జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ రాము, జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు నారాయణమ్మ ,సూరి, దాసు, తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజుగా చూడాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం : మంత్రి

నవతెలంగాణ -పెద్దమందడి



రైతును రాజుగా చూడాలన్నదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.శనివారం పెద్దమందడి మండలం అల్వాల, చిన్నమందడి, పామిరెడ్డిపల్లి, బలిజపల్లి, జంగమాయపల్లి గ్రామాలలో సింగిల్ విండో ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతును ఉద్దేశించి మాట్లాడుతూ యాసంగిలో రాష్ట్రంలో 56.44 లక్షల ఎకరాలలో వరి సాగు అయిందని వనపర్తి జిల్లాలో 1.50 లక్షల ఎకరాలలో సాగు అయిందని దాదాపు 4.20 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా జిల్లాలో 257 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. కోతలను బట్టి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు జరుగుతుందని వారన్నారు. యాసంగి కాబట్టి తేమ శాతంలో పెద్దగా ఇబ్బందులు ఉండవని, కోతలు పూర్తయిన వెంటనే రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని వారు తెలిపారు. తరుగు తీయొద్దని అధికారులను ఆదేశించామని, ఎక్కడయినా మిల్లర్లు తరుగుతీస్తే వారి లైసెన్సులు రద్దు చేయిస్తామని వారు హెచ్చరించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ధాన్యం కొనుగోళ్లు జరపాలని అధికారులను ఆదేశించారు. ఆరుగాలం కష్టపడ్డ రైతు పంట చేతికి వచ్చాక అమ్ముకునేందుకు ఇబ్బంది పడవద్దన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆలోచన అని, ఐకేపీ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కొనుగోలు కేంద్రాల వారు బాధ్యతగా, శ్రద్ధతో విధులను నిర్వహించాలని వారు సూచించారు. కొనుగోళ్లకు సంబంధించి అవసరమయిన గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను నిర్వహించాలని వారు అన్నారు. దేశంలో వంద శాతం వరి ధాన్యం సేకరిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని వారు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 7,100 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు, ధాన్యం తరలింపుకు రైతులకు ఇబ్బంది లేకుండా ఉండడానికి దాదాపు రెండు గ్రామాల మధ్యన, పెద్ద గ్రామం అయితే ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. సాగునీటి రాకతో గ్రామాల్లో వ్యవసాయరంగ స్వరూపం మారిపోయిందని, రైతులు ప్రతి ఎకరాను సాగుకు యోగ్యంగా మలుచుకుని వ్యవసాయం చేస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మండల రైతు బంధుద్యక్షులు రాజప్రకాశ్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, సింగల్ విండో ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, ఆయా గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

బాలుకు సన్మానం



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో జూరాల కాలువలో శనివారం ఉదయం ఇద్దరు కొట్టుకు పోతున్న వారిలో నలుగురిని రక్షించిన పట్టణానికి చెందిన తెలుగు బాలుకు స్థానిక సీఐ, మున్సిపల్ పాలకవర్గం ఘనంగా సన్మానించారు. అనంతరం స్థానిక మున్సిపల్ పాలకవర్గం వేసవిలో జాలి ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం బాలకు శాలువాలతో సన్మానించి అవార్డును అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సీఐ కె ఎస్ రత్నం, ఏఎస్ఐ బీచ్ పల్లి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్,సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మహాత్మ బసవేశ్వర జయంతి వేడుకలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఈనెల 23 ఆదివారం 9 గంటల 30 నిమిషాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ బసవేశ్వర జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించనున్నట్టు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్ తెలిపారు. ఈ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్, ప్రజా ప్రతినిధులు తెలిపారు.

కొనసాగుతున్న వీవోఏలనిరసన

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం పక్కన గల ఐకేపీ కార్యాలయం ముందర గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న సమ్మె శనివారం 6 రోజుకు చేరింది. ఈ సందర్భంగా వీవోఏలు వంటి కాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీసం వేతనం 26,000 ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రమేష్, బాలస్వామి, పద్మ ,రాజేశ్వరి, పల్లవి ,రవి ,శ్వేత ,మాధవి, పాల్గొన్నారు.



వేడెక్కుతున్న రాజకీయం...

ఇంకా కొన్ని నెలలో ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలో ఒకవైపు వేసవి వేడి, మరోవైపు అదేవిధంగా వివిధ రాజకీయ కూడా వేడెక్కినది. గత కొన్ని నెలల నుండి అధికార పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు పెండింగ్ పనులు పూర్తి చేయడం మరియు ప్రారంభోత్సవాలు, నిర్మాణాలు, శంకుస్థాపనలు చేస్తున్నారు.

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని సీసీ రోడ్ల నిర్మాణాలు,మన ఊరు మనబడి కార్యక్రమాలు పూర్తి చేయడం, కొత్త వాటికి శంకుస్థాపన లాంటివి చేస్తున్నారు. అదేవిధంగా వివిధ ప్రభుత్వ పథకాలు అయినటువంటి ఆసరా, కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతు బీమా, ముఖ్యమంత్రి సహాయనిధి ,ఇలా అనేక పథకాలను అమలు చేస్తున్న అధికార పార్టీ వర్గం ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలు మళ్లీ గెలిపిస్తారని ధీమతో ఉన్నారు. అదేవిధంగా అధికార పార్టీ పేరు చెప్పుకొని ఒక విజేఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసుకొని వివిధ కార్యక్రమాలు చేస్తున్న ఒక నాయ కుడు టికెట్ కోసం ఆశిస్తున్నాడు. అందుకు నియో జకవర్గంలో ఇదివరకు వర్షాకాలంలో ఇల్లు కోల్పో యిన వారికి సహాయ పడడం, నీటి సమస్యలకు బోర్లు వేయడం, విద్య, వైద్యంలో ప్రభుత్వ వైద్యశాలలో సదుపాయాలు కల్పించడం. పాం శాలల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వడం వంటి పనులు చేస్తూ ప్రజల ఆదరణ పొంది అధి కారపార్టీ టికెట్ కోసం ఆశిస్తున్నాడు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నుండి నియోజకవర్గంలో పూర్వం అమర్ చింత నియోజకవర్గం లో మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు వీరారెడ్డి కుమారుడు కే ప్రశాంత్ రెడ్డి నియోజకవర్గంలో కేంద్రమైన మక్తల్ లో పార్టీ ఇటీవల పార్టీ కార్యాలయం స్థాపి ంచి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదే మక్తల్ పట్టడానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాకిటి శ్రీహరి మరియు రాష్ట్ర గౌడ సంఘం నాయకులు కే నాగరాజు గౌడ్ మొదలగువారు కాంగ్రెస్ పార్టీలో పలు కార్యక్రమాలలో ప్రజలకు సంబంధించిన శుభకార్యాలు, మరణాలు ,ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ ప్రజలకు దగ్గరవు తున్నారు.అదేవిధంగా కేంద్ర అధికారపార్టీ అధికారంలో ఉన్న బీజేపీ నాయకులు గత శాసనసభలో రెండవ స్థానంలో ఉన్నటువంటి జలంధర్ రెడ్డి కూడా బూత్ కమిటీ ఏర్పాటు చేయడం, సమావేశాలు ఏర్పాటు చేసి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

కలిసొచ్చిన రంజాన్ కాలం

నియోజకవర్గంలోని పార్టీలకు నాయకులకు రంజాన్ కాలం 30 రోజులు రంజాన్ కాలం కలిసి వచ్చినట్లే చెప్పవచ్చు. ఎందుకంటే నెల రోజుల్లో వివిధ నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాలు, మున్సిపాలిటీ కేంద్రాలున్నాయి. కొన్ని ముఖ్య గ్రామాలలో మైనార్టీలకు ఇఫ్తార్ విందులు అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ లలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి మైనార్టీల దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేశారు.

ఘనంగా రంజాన్ పండుగ..,



ఆత్మకూరులో..

నవ తెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని మార్కెట్ యార్డు దగ్గర గల ఈద్గా దగ్గర ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ మండల బిఆర్ఎస్ నాయకులు మైనార్టీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి ,కౌన్సిలర్ రామకృష్ణ ,గడ్డమీద శ్రీనివాసులు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ అలీ, సిరాజ్, మోసిన్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : అమరచింత పట్టణం లోని స్థానిక ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగరాజు గౌడ్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, ప్రకాష్ ,అక్బర్ రహమతుల్లా, ఖాసిం,తులసి రాజు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి, కల్వరాల, తూముకుంట, బొల్లారం పలు గ్రామాలలో ముస్లిం సోదరులు ఆయా గ్రామాలలో ఈద్గా ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు కార్యక్రమంలో కల్వ రాల మజీద్ కమిటీ గ్రామ అధ్యక్షులు ఎండి సర్దార్, ఎండి రజాక్, ఎండి కాజా మైనుద్దీన్, ఎండి రఫీ మస్తాన్, ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట : ముస్లిం మైనారిటీలకు అతి పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా దగ్గర చేస్తున్న ప్రార్థనలో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని మైనార్టీ సోదరులకు ఈద్ ముబారక్ తెలిపారు. అదేవిధంగా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని బెస్ట్ గ్రామర్ హై స్కూల్ కు చెందిన 7 వ తరగతి విద్యార్థిని ఉన్న సభ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలన్నీ ఆల్ఫాబెటికల్ ఆర్డర్లో వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నిటిని కూడా ఆల్ఫాబెటికల్ ఆర్డర్లో చెప్పిన 7 వ తరగతి విద్యార్థిని ఉన్న సభను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అభినందించి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం కౌన్సిలర్ ఖజమైనోద్దీన్, కో ఆప్షన్ సభ్యుడు వహీద్ నివాసంలో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకేసిని విశ్వేశ్వర్, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోటలో..

పెబ్బేరు : రంజాన్ పండుగను పెబ్బేరు మండలంలో ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో పురపాలక కేంద్రంలో నూతన వస్త్రాలు ధరించి దర్గాల దగ్గర నమాజ్ చేశారు. మాసం రోజులపాటు పవిత్రంగా ఉపవాస దీక్షలతో ఉన్న ముస్లిం సోదరులు రంజాన్‌పర్వదినాన్ని పురస్కరించుకొని ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని శుభా కాంక్షలు తెలుపుతున్నారు.

వనపర్తి రూరల్ : రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా దగ్గర ముస్లిం సోదరులకు అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ కమిటీ సభ్యులు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులైన టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షఫీ కి శాలువా కమిటీ శుభాకాంక్షలు తెలిపారు .సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, హిందూ ముస్లిం క్రైస్తవులు అన్నదమ్ము కలిసిమెలిసి ఉండాలని కోరారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో తుంకుంట సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యం లో వరి కొనుగోలు కేంద్రాన్ని మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ గ్రామ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో



వరి కొనుగోలు విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తుంకుంట సింగిల్ విండో డైరెక్టర్ నరసింహ. తుంకుంట సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, తూము కుంట సింగిల్ విండో కార్యదర్శి రాము. సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : అమరచింత మండల పరిధిలోని పాంరెడ్డి పల్లె గ్రామ లో రైతు వేదిక నందు శనివారం స్థానిక శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పావనివెంకటరెడ్డి, జెడ్పీటీసీ సరోజ వెంకటయ్య, మోహన్ రెడ్డి ,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

టీచర్ల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

రాష్ట్రంలో టీచర్ల ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియను ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించి ఈ వేసవి సెలవుల్లోని పూర్తిచేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ కోరారు. శనివారం నిర్వహించిన అచ్చంపేట డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి బదిలీలు, ప్రమోషన్లు లేక ఉపాధ్యాయులు మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను తక్షణమే విడుదల చేయాలని, జూలై 2023 నుంచి కొత్త పీఆర్సీ ఇచ్చుటకు కమిటీని ఏర్పాటు చేయాలని, సీపీఎస్ అంశం రాష్ట్ర పరిధిలోనే ఉన్నందున ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దుచేసి పాతపెన్షన్ అమలు చేయాలని, 317జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ప్రకటించిన విధంగా పదివేల పీఎస్, హెచ్‌ఎం పోస్టులను ప్రమోషన్ ద్వారా భర్తీచేయాలని, అదేవిధంగా మనఊరు- మనబడి మొదటి విడత పనులు ఈ వేసవిలోనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగర శ్రీనివాసులు, పెంట్యానాయక్, వివిధ మండలాల తపస్ నాయకులు అరవింద్‌రావు, కమలేకర్‌నాగేశ్వర్‌రావు, ఆంజనేయులు, రాజేష్, రమేష్, సతీష్, రాము, తిరుపతయ్య, గోవర్ధన్ పాల్గొన్నారు.

రసాయనశాస్త్రంలో ప్రవీణ్ కుమార్‌కు డాక్టరేట్

కందనూలు: జిల్లా కేంద్రానికి చెందిన ఎమ్. ప్రవీణ్ కుమార్‌కు రసాయన శాస్త్రంలో డాక్టరేట్ లభించింది. రసాయన శాస్త్ర విభాగంలో ఎకో ఫ్రెండ్లీ సింథసిస్ ఆఫ్ సిల్వర్ నానోపార్టికల్స్ క్యారెక్టరైజేషన్ అండ్ అప్లికేషన్స్ అనే అంశంపై అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, మీనా పర్యవేక్షణలో పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసినందుకుగాను రాజస్థాన్లోని ఓపీజేయస్, విశ్వ విద్యాలయం రసాయన శాస్త్రవిభాగంలో ప్రవీణ్‌కుమార్‌కు డాక్టరేట్ పట్టాను అందించింది ప్రస్తుతం ప్రవీణ్‌కుమార్ మహబూబ్ నగర్‌లోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీకళాశాలలో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యపకేతర బృందం, కుటుంబ సభ్యులు, విద్యసంచాలకులు డాక్టర్ డీఎస్ఆర్ రాజేందర్‌సింగ్, ప్రవీణ్ కుమార్‌కు డాక్టరేట్ రావడంపై హర్షం వ్యక్తం చేస్తు అభినందించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నర్వ: మండలం పరిధిలోని యాంకీ గ్రామ సర్పంచ్ వై వెంకటేశ్వర్ ఈ నెల 12న గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఏకా దశదిన కర్మ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెంరామ్మోహన్‌రెడ్డి శనివారం యాంకీ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ లక్ష్మణ్, బీఆర్ఎస్ మండల నాయకులు దండు అయ్యప్ప, మండ్ల చిన్నయ్య, చిన్న వెంకటన్న, టి ప్రతాప్, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, ఎర్ర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు రైతు మృతి

గట్టు: మండల పరిధిలోని సల్కాపురం గ్రామానికి చెందిన బోయ హన్మంతు (55)సంవత్సరాలు పిడుగుపాటుకు గురై శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం రావడం చేత అతడి పొలంలో ఉన్న వరిధాన్యంపై కవర్లు కప్పడానికి హన్మంతు, అతడి కుమారుడు తిమ్మప్ప ఇద్దరు కలిసి ఇంటి నుంచి బయలుదేరి వరిధాన్యంపై కవర్లు కప్పుతుండగా అర్ధరాత్రి సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం రావడంతో హన్మంతు పిడుగుపాటుకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అతడి భార్య ఈరమ్మ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

మొక్కజొన్న కొనుగోలు చేయాలి

ఉండవల్లి: జిల్లాలో రబీ సాగులో రైతులు మొక్కజొన్న పంటను సాగు చేసినట్లు ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఈదన్న డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని మొక్కజొన్న పంట సాగుచేసిన రైతులను తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాగుచేసిన రైతులు దళాల చేతులు నష్టపోకుండా పండించిన పంటను మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు సుధాకర్, గోవిందు, వెంకటేశ్వర్లు, మహేష్ పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

నారాయణపేట టౌన్ : సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన ఎల్‌వోసీ పత్రాన్ని జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కోయిలకొండ మండలంలోని చందాపూర్‌కి చెందిన మొగులయ్య తండ్రి బాలయ్య అనారోగ్య కారణంగా ఉన్నందున మెరుగైన అత్యవసర వైద్య చికిత్స కోసం ఆయన సోదరుడికి రూ. 2లక్షల ఎల్‌వోసీ పత్రాన్ని ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పెద్దకొత్తపల్లి : మండలం వెన్నచర్లలో ఈ నెల 23న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984 85 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహిస్తున్నట్ల పాఠశాల పూర్వ విద్యార్థులు మాధవాచారి సురేందర్ మల్లికార్జున్ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడపాలి

ఇటిక్యాల: గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడపాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జి ఎం జి కృష్ణ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఆర్.గార్లపాడు, దువాసిపల్లి షేక్‌పల్లి గ్రామాల్లో ప్రజలు, విద్యార్థులు చేపట్టిన బస్సు దీక్షకు ఆయన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందన్నారు. అత్యవసర సమయాలలో ఆస్పత్రులకు వెళ్లాలంటే నరక యాతన అవుతుందన్నారు. ఉద్యమాలు చేసి తెచ్చుకున్న స్వరాష్ట్రంలో కూడా ప్రజలకు కన్నీళ్లు మిగిలాయని అన్నారు. వ్యవసాయ రైతు లు పండించిన ధాన్యాన్ని మార్కెట్లకు తరలించాడానికి కూడా రవాణా సౌకర్యం కష్టమైందన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టి గద్వాల డిపో నుంచి ఆలంపూర్ డిపో వరకు ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలన్నారు. మండల అధ్యక్షుడుతిరుపాల్, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, నాయకులు భీమ న్న, పరుష రాముడు, ఆకేపోగు బిసన్న, రాంబాబు, రవి కిరణ్, రవి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు దీక్షలు కొనసాగిస్తాం



కొల్లాపూర్‌లో..

తెలకపల్లి : తమ సమస్యలను పరిష్కరించే వరకు దీక్షలు కొనసాగిస్తామని వీవోఏలు అన్నారు. ఐకేపీ, వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం ఆరో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వీవోఏలు మాట్లాడుతూ.. ఉద్యోగభద్రత కల్పించి కనీస వేతనం రూ. 26వేల రూపాయలను ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కార్యదర్శి ఉపాధ్యక్షుడు ఖాజాజి వీవోఏలు నీలమ్మ, భాగ్య, ఉమా, శివ, అంజలి, భార్గవి, మహా లక్ష్మి, విజయలక్ష్మి గిరిజమ్మ పరహత్ బేగం, రామకృష్ణ పాల్గొన్నారు.

కొల్లాపూర్: ఐకేపీ, వీవోఏలు సీఐటీయూ ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మె శనివారంతో ఆరో రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్ మాట్లాడుతూ.. ఐకేపీ, వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించి, సర్ప్ నుంచి ఐడీ కార్డులు ఇచ్చి, గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వీవోఏలా వ్యక్తిగత ఖాతాలో చెల్లించి, అర్హులైన వీవోఏలను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి నరసింహ, అమీన్, మండల అధ్యక్షురాలు లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి మాధవి, కో-శాధికారి చంద్రకళ, తాలూకా ఉప కార్యదర్శి అలివేల, సభ్యులు అర్జునయ్య, రామ్, బద్రి, సుశీల పాల్గొన్నారు.

నవతెలంగాణ- బిజినేపల్లి

మండల కేంద్రంలోని వీవోఏల సమ్మె శనివారానికి ఆరో రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు బోనాసి శుబాకర్ మా ట్లాడుతూ.. వీవోలేకు కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని, అర్హులైన వారిని సీసీలుగా ప్రమోషన్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏల మండల అధ్యక్షురాలు అనిత, ఆంజనేయులు, రాజేశ్వరి, మునిస్వామి, ఎల్లస్వామి, శశిరేఖ, సునీత, శివలీల పాల్గొన్నారు.

మే డే ను విజయవంతం చేద్దాం: సీఐటీయూ



నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో శనివారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. వెంకట్రామరెడ్డి, బలరాం హాజరై మాట్లాడుతూ.. కార్మికుల పండుగ దినమైన మేడేను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. శ్రమజీవుల పండుగ మేడే అని గుర్తు చేశారు. చికాగో నగరంలో కార్మికుల విరోచిత పోరాట స్ఫూర్తితో మొదలైన మేడే నేడు ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుగుతుందన్నారు. మే 1న జిల్లా కేంద్రంలో మండలకేంద్రాలలో జరిగే మేడే ఉత్సవాలకు అంగన్వాడీ, ఆశావర్కర్లు, గ్రామపంచాయతీ కార్మికులు, మున్సిపల్ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు, వీవోఏ ఆర్పీలు, ఆటో, వీధి వ్యాపారులు తదితర రంగాల కార్మికులు అందరూ అత్యధిక సంఖ్యలో హాజరై మేడేను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు బి.కాశీనాథ్, సీఐటీయూ జిల్లా నాయకులు జోషి, డి. కృష్ణయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మను పాడుబలరాం, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఈద్-ఉల్-ఫితర్

• శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు



కందనూలులో..



తెలకపల్లిలో..

నవ తెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలో శనివారం ముస్లింల పవిత్ర రంజాన్ ముగింపు సందర్భంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ప్రార్ధన అనంతరం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి జిల్లా కేంద్రంలోని మస్జిద్ వద్దకు వెళ్లి ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని అన్ని మసీదులను కలియ తిరుగుతూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ప్రతి మసీదులో ము స్లిం మత గురువులు ఆయా కమిటీల బాధ్యులను నమాజ్‌కు వచ్చిన భక్తులను కలి సి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బీఎస్పీ నాయకుడు కొత్తపల్లి కుమార్ ఆధ్వర్యంలో అన్ని మసీదులను తిరుగుతూ ముస్లింలకు రంజాన్ పండుగ శుభా కాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డితో పాటు జిల్లా గ్రంధాలయ చైర్మన్ హనుమంతరావు, మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన భాస్కర్ గౌడ్, కౌన్సిలర్లు ఖాజా ఖాన్‌లతోపాటు బీఆర్ఎస్ నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా బాధ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలో పరిసర గ్రామాల్లో శనివారం రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ముస్లిం మతపెద్దలు రంజాన్ పర్వదిన ప్రత్యేకతను వివరించారు. ఈ సందర్భంగా ముస్లింలకు ఈద్‌ముబారక్ అంటూ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, బంధువులు ముస్లింలకు ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు ఆర్ శివశంకర్, మల్లేష్, రాజేష్, శివకుమార్ ప్రవీణ్, ముస్లిం మత పెద్దలు, మజీద్ కమిటీ నాయకులు ముస్లింలు పాల్గొన్నారు.

మరికల్: మండల కేంద్రంలోని రంజాన్ వేడుకలు భక్తిశ్రద్ధలతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షను పాటించి ఈద్‌ముబారక్ మండలకేంద్రంలో ఘ నంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సీఐ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి, మండల పరిధిలోని గ్రామాల్లో రంజాన్ వేడుకలకు ముస్లింలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మండల కాంగ్రెస్ నాయ కులు జె మల్లయ్య మాట్లాడు తూ.. మండలంలో హిందూ ముస్లిం ప్రేమరాగంతో కలిసి మెలిసి ఉంటున్నమని తెలిపారు . మరికల్ గ్రామ సర్పంచ్ కె గోవర్ధన్, జెడ్పీవైస్ చైర్మన్ సురేఖరెడ్డి, వైస్ ఎంపీపీ రవికుమార్ కో- ఆప్షన్ నెంబర్ల్ ఎండీ మతిన్, కాంగ్రెస్ మండల నాయకులు జి గోవర్ధన్, హరీష్, గొల్ల కృష్ణయ్య, బీఆర్ఎస్ అధ్యక్షుడు లంబాడి తిరుపతయ్య, పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎంపీటీసీలు సుజాత శ్రీనివాసులు, గోపాల్, భూత్పూర్ కొండారెడ్డి, రాజేష్, రామస్వామి, సుధాకర్‌గౌడ్, ఆంజనేయులు, రవి కిరణ్, కుసూరురవికుమార్, భూ సంరక్షణ కమిటీ సభ్యుడు రాజ మల్లేష్, వివిధ పార్టీ నాయకులు, గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు, కో-ఆప్షన్ నెంబర్లు, ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఊట్కూర్: మండలం పరిధిలోని చిన్నపొర్ల, ఊట్కూర్, పులిమామిడి, బిజ్వార్, పెద్దజట్రం, పెద్దపొర్ల, పగిడిమారి తదితర గ్రామాల్లో రంజాన్ పండుగ ఘనంగా ముస్లింలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల నుంచి ఊరికి ఎప్పుడు వెళ్లి ఈద్గాకు చేరుకుని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా రంజాన్ పండుగ ప్రాముఖ్యత గురించి మతగురువులు వివరించారు. అనంతరం ఒకరికి, ఒకరు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నపొర్లలో ఈద్గా దగ్గర ముస్లింలు నీటిసౌకర్యం ఏర్పాటు చేశారు.

అచ్చంపేట రూరల్ : అల్లా అనుగ్రహం అందరిపై ఎల్లవేళలా ఉండాలని, అందరి జీవితాలు సుఖశాంతులతో ఆనందంగా గడపాలని కోరుకుంటూ ముస్లిం లకు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని మసీదులు, ఈద్గా వద్దకు చేరుకుని ముస్లింల ప్రత్యేక ప్రార్ధనల అనంతరం వారిని ఆత్మీయ అలింగనం చేసుకుని రంజాన్ శుభకాంక్షలు తెలిపారు. అదేవిధంగా అదేవిధంగా అచ్చంపేటలోని ఈద్గా వద్ద ముస్లింలు తమ ప్రార్థన అనంతరం వారిని మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ వారిని కలిసి అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ముస్లింలు, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్: ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా శనివారం పట్టణంలోని గ్రామాల్లోని ముస్లింలు ఈద్గాల వద్ద సామూహిక ప్రత్యేక నమాజులు చేపట్టారు. పట్టణంలోని ఈద్గా దగ్గరికి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల పెల్లి జగదీశ్వరరావు పాల్గొన్నారు. పూజ ముగించుకొని వచ్చిన ముస్లింలకు ఆలింగనం చేస్తూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఖాదర్ భాషా దర్గా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

కల్వకుర్తి: పట్టణంలో రంజాన్ వేడుకలు ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణ సమీపంలోని పలు ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. రంజాన్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ, మాజీమంత్రి చిత్తరంజన్ దాస్, మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, సుదర్శన్‌రెడ్డి ముస్లింలకు ఈద్ ముబారక్ చెప్పారు.

నారాయణపేట టౌన్: మండల పరిధిలోని కోటకొండలో శనివారం ముస్లింలు ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించుకున్నారు. తిరుమలాపూర్ గేట్ నుంచి ఈద్గా వరకు భారీ ర్యాలీగా వెళ్లి ప్రార్థనలు (నమాజ్) చేశారు. ప్రార్థనల అనంతరం గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, వివిధ రాజకీయ పార్టీ నాయకులు ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి. రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వేపూరి రాములు, సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ జిల్లా నాయకులు కాశీనాథ్, యాదగిరి, బీజేపీ నాయకులు కే. శ్రీనివాస్, రాములుగౌడ్, యూనివర్సిటీ ప్రొఫెసర్ మైనుద్దీన్, యూసుఫ్, గులాబ్ రసూల్, అబ్దుల్ రెహమాన్, రుక్మాత్, మాజీ ఉపసర్పంచ్ కాజాపాల్గొన్నారు.

గట్టు: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని మాచర్ల, బలిగెర, చాగదోనా తదితర గ్రామాల్లోని శనివారం ముస్లింలు ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించుకున్నారు. ముస్లింలు ఈద్గాలో ప్రార్ధనలు చేశారు. ప్రార్థనల అనంతరం జెడ్పీటీసీ బాసుశ్యామల హన్మంతు నాయుడు, ఎంపీపీ విజయ్‌కుమార్, సర్పంచులు హ న్మంతునాయుడు, సిద్ధిరామప్ప, ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

బిజినేపల్లి: మండల కేంద్రంలోని పీర్లగుట్ట ఈద్గాలో శనివారం ముస్లింలు ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక నమాజును చేశారు. ముస్లింలు ఉత్సాహంగా ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక నమాజును గావించారు. మత గురువులు ఆధ్యాత్మిక బోధన చేశారు. ఈ ప్రార్ధనలలో ముస్లిం మైనారిటీ సంఘం అధ్యక్షుడు మహమ్మ ద్, తాజుద్దీన్, ఉపాధ్యక్షుడు అమీర్, అహ్మద్, ట్రెజరర్ కో-శాధికారి వహీద్, మత పెద్దలతో పాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ మండల మైనార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ గఫూర్‌తోపాటు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

నర్వ: మండల వ్యాప్తంగా రంజాన్ పండుగ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని రాయికోడు, లంకాల, కాల్వల, పెద్ద కడుమూర్, రాంపూర్ గ్రామాల్లోని జామియా మసీదులు, దర్గాల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. దీంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లవిరిసింది. ముస్లింలు ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలో ఉన్న ఈద్గాతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నీ ఈద్గాలలో ప్రజా ప్రతినిధులు సామూహిక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నియోజకవర్గ ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఉండవల్లి: మండల వ్యాప్తంగా రంజాన్ పండుగ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. శనివారం భక్తిశ్రద్ధలతో ముస్లింలు మసీదులో ప్రార్ధనలు చేసి కలిసిమెలిసి భక్తిని చాటుకున్నారు. మానవపాడు మండల పరిధిలోని ముస్లింలు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మసీదులో ప్రార్ధనలు చేసి ఉత్సవా లను జయప్రదంచేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, ముస్లింలు పాల్గొన్నారు.

వంగూరు: మండల వ్యాప్తంగా రంజాన్ పండుగ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ముస్లింలు ఉత్సాహంగా ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక నమాజును గావించారు. ముస్లింలు ఒకరికొకరు రం జాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ఎంపీటీసీ రమేష్‌గౌడ్, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు హమీద్, జనార్ధన్, వార్డు మెంబర్ రఫీ, జంగయ్య, సెమీన్‌ఖాన్, గఫూర్, జాఫర్, జానీ ఉన్నారు.

తిమ్మాజీపేట: మండలంలోని తిమ్మాజిపేట గుమ్మకొండ, ఆవంచ, గోరిటలో శనివారం ముస్లింలు ఘనంగా రంజాన్ పండుగను నిర్వహించుకున్నారు. ము స్లింలు ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనం అనంతరం ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని యాపట్ల, వెన్నచర్ల,పెద్దకొత్తపల్లి, మరికల్, పెద్ద కార్వాముల, పెద్దకొత్తపల్లి, సాతాపూర్, కల్వకోల్, చంద్రకల్ తదితర గ్రామాల్లో గత నెల రోజులుగా పవిత్రంగా ఉపవాస దీక్షను నెరవేర్చిన ముస్లింలు శనివారం రంజాన్ వేడుకల సందర్భంగా ఈద్గాల వద్దకు వెళ్లి ప్రార్ధనలు చేశారు. అనంతరం ముస్లింలు ఈద్ ముబారక్ చెప్పుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. కార్యక్రమంలో సుల్తాన్, డబల్ రొట్టె బాబా, బాలపీరు, మహమూద్ బసిరుద్దీన్, బాబు ఖాన్, బాబాసయ్యద్, నిరంజన్, ఎండీ కాజా, సాదిక్, ఖాసిం పాల్గొన్నారు.



అచ్చంపేటల రూరల్‌లో..



బిజినేపల్లిలో..



పెద్దకొత్తపల్లిలో..



గట్టులో..



నర్వలో..



తిమ్మాజీపేటలో..



వంగూరులో..



నారాయణపేటలో..

పిడుగుపాటుకు రెండు ఎద్దుల మృత్యువాత

తెలకపల్లి: పిడుగుపాటు గురై రెండు ఎద్దులు మృతిచెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రాకొండ గ్రామానికి చెందిన వ్యవసా య రైతు అంకురి రాములు తన వ్యవసాయ పొలంలో తన రెండు ఎద్దులను కట్టేసి ఉంచగా శనివారం తెల్లవారుజామున ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి పిడుగుపడి రెండు ఎద్దులు అక్కడికక్కడే మృత్యువాత పడినట్లు వారు తెలిపారు. మిగతా జీవులుగా ఉన్న ఎద్దులను చూసి రైతు కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఎద్దుల విలువ రూ.1 లక్ష 60 వేలు ఉంటుందని బా ధిత కుటుంబ రైతుకుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి: సీఐ

నారాయణపేట టౌన్: వేసవి కాలంలో ప్రజలు దొంగతనాలపై జాగ్రత్తగా ఉండాలని, దొంగతనాలు జరగకుండా జాగ్రత్త వహించాలని సీఐ రవిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు రాత్రి సమయాలలో ఇంటి బిడ్డలపై పడుకున్నప్పుడు ఇంటికి తాళాలు వేసుకోవాలని విలువైన వస్తువులు వెంటపెట్టుకొని ఆరు బయట పడుకోరాదని తెలిపారు. పేట సర్కిల్ పోలీస్ పరిధిలో దొంగతనాల నిర్మూలన కోసం మొబైల్ పెట్రోలింగ్, బ్లూ కోట్స్, ఫుట్ పెట్రోలింగ్, ముఫ్టీలో పోలీసులతో నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. తమ కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారంఇవ్వాలని సూచించారు.

హామీలను నెరవేర్చండి: సీపీఐ

బిజినేపల్లి : పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు బాలనరసింహ డిమాండ్ చేశారు. శనివారం జరిగిన సీపీఐ ప్రజాపోరు యాత్ర సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ హటావో దేశ్ కో బచావో నినాదంతో జిల్లా సమగ్రఅభివృద్ధికి భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 17న చర్లలో ప్రారంభమైన సీపీఐ ప్రజాపోరుయాత్ర ఈ నెల 25న నాగర్ కర్నూల్ చేరుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామపంచాయతీ వద్ద నిర్వహించనున్నట్లు ఈ సభకు ప్రతి పల్లె నుంచి ప్రజలు తరలి రావాలని పిలుపు ఇచ్చారు. రెండోసారి మోదీ అధికారం చేపట్టిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలను అమాంతం పెంచి సామాన్యుడు మూడు పూటలా తిండి తినే పరిస్థితి లేకుండా చేశారని విమర్శించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వెంకటయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రమౌళి, మండల కార్యదర్శి సీపీఐ కృష్ణాజి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు మధుగౌడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్, కార్యదర్శి రవి పాల్గొన్నారు.

ఘనంగా లెనిన్ జయంతి

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలోని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో శనివారం లెనిన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షత బి నర్సింహులు, పార్టీ మండల కార్యదర్శి వహించగా పార్టీ జిల్లా నాయకులు కాలేశ్వర్, డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మాట్లాడుతూ.. రష్యా విప్లవ రథసారథి కామ్రేడ్ లెనిన్ అని అన్నారు. 1925లో భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందని లెనిన్ చనిపోయి 99 సంవత్సరాలు గడుస్తున్నా ఆయన జనం గుండెల్లో చిరస్థాయిగా విప్లవీరుడుగా రష్యాల్లో ఇప్పటికీ ఉంటున్నాడని ఆయన గుర్తుచేశారు. సీపీఎంఎల్ ప్రజాపంథా పార్టీ పట్టణ కార్యదర్శి నారాయణ, అరుణోదయ రాష్ట్ర నాయకులు అంజి, పార్టీ పట్టణ నాయకులు లాలుప్రసాద్, టీపీటీఎఫ్ మాజీ నాయకులు రామకృష్ణ, నరసింహ, సతీష్ పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు సన్మానం

కృష్ణ: ఆసియా, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లను సాధించిన కుమ్మరి శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సన్మానించారు. మండల పరిధిలోని మురా హారదొడ్డికి చెందిన కుమ్మరి శ్రీనివాస్‌ను శనివారం తన క్యాంప్ కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తన జ్ఞాపకశక్తిని ప్రదర్శించి ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్, ఇంటర్నేషనల్ వండర్ బుక్‌ఆఫ్ రికార్డ్స్‌లను సాధించుకున్నాడు. ఇదే కృషితో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు సాధించాలనే లక్ష్యంతో ఉన్నానని శ్రీనివాస్ తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇదే కృషితో గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డ్‌ను సాధించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి, ఈశ్వర్, హుస్సేన్ పాషా, శేఖర్ రెడ్డి, అవినాష్ రెడ్డి, చెన్నయ్య గౌడ్, వర్కూర్ శివ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన చైర్మన్

నర్వ: మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డిని శనివా రం పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి పరామర్శంచారు. అనారోగ్యంతో హైదరాబాదులోని ఏఐజీ ఆస్పత్రిలో మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న రేవంత్‌రెడ్డి, నర్వ గ్రామస్తులు శనివా రం హైదరాబాదులోని ఆస్పత్రికి చేరుకొని ఎమ్మెల్యేను పరామర్శించారు.

తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన నాయకులు

కందనూలు: శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో జిల్లా మార్కెట్ యార్డ్‌లో ఉన్న మొక్కజొన్న, వేరుశెనగ తడవడంతో అసెంబ్లీ నాయకులు కొండ నాగేష్, బీజేపీ బృందంతో కలిసి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు.. ఎప్పటిలాగే తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించాలని డిమాండ్ చేశారు. అనంతరం కొండనాగేష్ మాట్లాడుతూ.. తడిసిన ధాన్యం అయిన సరే రైతు నష్టపోకుండా మద్దతు ధరకు విక్రయించాలని, రైతులకు ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేకాడి లక్ష్మణ్, చాపలస్వామి, మండల వైస్ ప్రెసిడెంట్ మల్లేష్, తాడూర్ మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, నాగనూల్ కృష్ణ, రాము పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

వెల్దండ: మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన శ్యామ్ పూరిరాములు, బర్కత్‌పల్లి గ్రామానికి చెందిన భూమయ్య రోడ్డు ప్రమాదం లో తీవ్ర గాయాలై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాధితులను పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. చికిత్స నిమిత్తం రూ.5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, బర్కత్ పల్లి ఉపసర్పంచ్ నర్సింహా, తలకొండపల్లి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, రూపం వెంకట్ రెడ్డి, వరికుప్పల రాజశేఖర్, వడ్డెమోని శివకుమార్, సతీష్, సుమన్‌నాయక్ ఉన్నారు.